| | | |
|---|---|---|
| **రాస్ – ఆచార్య రంగా కృషి విజ్ఞాన కేంద్రము<br>కరకంబాడి పోస్టు, రేణిగుంట మండలం – 517520<br>చిత్తూరు జిల్లా<br>మినుము(ఉద్దులు)పంటసాగు (ఒక ఎకరాకు)** | | |
| 1 | *నేలలు: నీరు నిల్వ ఉండని ఇసుక, రేగడి మరియు ఒండ్రునేలలు<br>ఒకసారి నాగలితోను రెండు సార్లు గొర్రుతోను మెత్తగా దున్ని గుంటక తోలి నేలను తయారు చేయాలి.* | |
| 2 | *దుక్కిలో* | *పశువుల ఎరువు/కంపోస్టు – 2 టన్నులు* |
| 3 | *రకాలు* | *టి – 9 (70–75 రోజులు), ఎల్.బి.జి – 20(75 రోజులు),పి.బి.జి – 1(85 రోజులు), పి.బి.జి – 107 (85–90 రోజులు)* |
| 4 | *విత్తన మోతాదు* | *ఎకరాకు 6.4 –7.2 కిలోలు (ఖరీఫ్‌లో) 10 –12 కిలోలు (వేసవిలో)* |
| 5 | *విత్తటానికి ముందు* | *యూరియా – 17 కిలోలు, సూపర్ ఫాస్పేటు –125 కిలోలు వేసి గొర్రుతో కలియదున్నాలి* |
| 6 | *విత్తన శుద్ధి* | *కిలో విత్తనానికి 30 గ్రాముల కార్బోసల్ఫాన్ మరియు కార్బెండిజమ్ 2.5 గ్రా తో విత్తనశుద్ధి చేయడంవలన పంటను చీడలు మరియు తెగుళ్ళనుండి కాపాడవచ్చును.* |
| 7 | *విత్తే సమయం* | *ఖరీఫ్‌లో : జూన్ 15 నుండి జూలై 15 వరకు<br>రబీలో : అక్టోబర్ మాసం<br>వేసవిలో : ఫిబ్రవరి – మార్చి మాసాలలో* |
| 8 | *విత్తు దూరం* | *వరుసల మధ్య: 30 సెం.మీ మొక్కల మధ్య: 10 సెం.మీ<br>వేసవిలో 22.5 X 10 సెం.మీ* |
| 9 | *విత్తటం* | *సాళ్ళలో గొర్రుతో వేయాలి.* |
| 10 | *రసాయనాలతో కలుపు నివారణ* | *పెండిమిధాలిన్ 1.3 – 2.0 లీ. విత్తిన వెంటనే లేక మరుసటి రోజున గానీ నేలపై పిచికారి చేయాలి. మిగిలిన కలుపును గొర్రుతో అంతరకృషి చేసి అరికట్టాలి.* |
| 11 | *విత్తిన 15 రోజుల తరువాత* | *కుదురుకు 1–2 మొక్కలు ఉంచి మిగిలినవి పెరికివేయాలి* |
| 12 | *విత్తిన 30 రోజుల తరువాత వర్షాలు పడితే* | *కొరినోస్పోరా ఆకుతెగులు సోకుతుంది. ఆకులపై చిన్నచిన్న గుండ్రని గోధుమ రంగు మచ్చలు ఏర్పడి అనుకూల వాతావరణంలో పెద్దమచ్చలు వలయాకారంగా ఏర్పడి ఆకులు ఎండి రాలిపోతాయి. దీని నివారణకు 2.5గ్రా మాంకోజెబ్ లేదా 3గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.* |
| 13 | *పురుగులు మరియు తెగుళ్ళు* | |
| | *చిత్తపురుగులు, ఆకుముడుత పురుగు, తెల్లదోమ మరియు పొగాకు లద్దె పురుగుల పంటపై ఆశించును.<br>బూడిదతెగులు, సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు, ఎండు తెగులు (విల్ట్), కుంకుమ తెగులు, పక్షికన్ను తెగులు మరియు మొజాయిక్ తెగుళ్ళు ఆశించును.* | |
| **14** | *బంగారు వన్నెగల సన్నని తీగ పైరుపై వ్యాపించి మొక్కల నుండి రసం పీలుస్తుంది. దీనిని పెరికి కాల్చివేయడం ద్వారా మాత్రమే నివారించాలి. ఆలస్యంచేస్తే పైరంతా వ్యాపించి ప్రతిసంవత్సరం పొలంలో కనిపించి పైరును నష్టపరుస్తుంది.* | |